VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారే" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 20-01-2024 సంపుటి : 06 సంచిక : 131 పేజీలు : 8 వెల : రూ 3-00

# బాల్యాన్ని గుర్తు చేసుకుని ప్రధాని మోదీ భావోద్వేగం



షోలాపూర్, జనవరి 19 ( విభారె) మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 8 అమృత్ ప్రాజెక్ట్‌లకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం (జనవరి 19) శంకుస్థాపన చేశారు.దాదాపు రూ.2,000 కోట్ల విలువైన ప్రాజెక్ట్ ఇది. అనంతరం మోదీ ప్రసంగిస్తూ చిన్ననాటి రోజులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన ఒకింత భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టుకున్నారు. ప్రధాన మంత్రి ఆవాస యోజన-అర్బన్ (ఖఓంజ-జ) పథకం కింద మహారాష్ట్రలో 90 వేలకుపైగా ఇళ్లను పంపిణీ చేశారు. షోలాపూర్‌లోని రాయ్‌నగర్ హౌసింగ్ సొసైటీకి చెందిన చేనేత కార్మికులు, విక్రేతలు, పవర్ లూమ్ కార్మికులు, ర్యాగ్ పికర్స్, బీడీ కార్మికులు, డ్రైవర్లు, తదితరులకు కొత్తగా నిర్మించిన 15 వేల ఇళ్లను లబ్ధిదారులకు అందజేశారు.'నా చిన్న తనంలో ఇలాంటి ఇంట్లో ఉండాలనుకున్నాను'అనంతరం మోదీ సభలో ప్రసంగించారు.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద దేశంలోనే అతిపెద్ద సొసైటీని ఈ రోజు ప్రారంభించాం. ఇళ్లను చూడటానికి వెళ్లినప్పుడు నా బాల్యం గుర్తొచ్చింది. నా చిన్నప్పుడు ఇలాంటి ఇంట్లో నివసించే అవకాశం వస్తుందా అని అనుకున్నాను.. అంటూ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం గద్గత స్వరంతో మాట్లాడుతూ.. కాని నేడు వేలాది కుటుంబాల కలలు నెరవేరడం చూసి నాకు సంతృప్తి కలిగింది. వారి ఆశీర్వాదాలే నాకు అతిపెద్ద ఆస్తి. బడుగు వర్గాల వారికి గృహాలు అందిచాలనే మా నిబద్ధతలో ఒక కీలక మైలురాయి అధిగమించామన్నారు. హౌసింగ్ ప్రాజెక్ట్, ప్రతిష్టాత్మకమైన ఖఓంజ-అర్బన్ పథకంలో భాగంగా పట్టణ పేదలకు మౌలిక సదుపాయాలతో కూడిన పక్కా గృహాలను అందించడం ద్వారా వారి గృహ అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు గుర్తు చేసుకున్నారు.'మీరంతా రామ జ్యోతి వెలిగించాలి'శ్రీరాముడి ఆశయాలను అనుసరించి దేశంలో సుపరిపాలన, నిజాయితీ రాజ్యమేలేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. జనవరి 22న 'రామజ్యోతి'ని వెలిగించాలని ప్రజలను కోరారు. ప్రజల జీవితాల నుండి పేదరికాన్ని తొలగించడానికి ఇది ఒక ప్రేరణ అని ఆయన అన్నారు. 'మోదీ హామీ ఇస్తే.. అది నెరవేర్పు హామీ' అని ఆయన అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను గౌరవించాలని రాముడు మనకు బోధించాడు. పేదల సంక్షేమం, సాధికారత కోసం మేము నిర్దేశించిన అన్ని లక్ష్యాలను నెరవేరుస్తున్నామన్నారు. ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి 10 ఏళ్లు పట్టిందని, ఈ సౌకర్యాల కొరత పేదలకు, ముఖ్యంగా మహిళలకు అవమానకరమని మోదీ అన్నారు. 'ఇజ్జత్‌కీ గ్యారెంటీ' కింద మహిళల కోసం 10 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని, ఇప్పటివరకు నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించామని మోదీ అన్నారు.తమ ప్రభుత్వం పేదల సంక్షేమం, కార్మికుల గౌరవంపై దృష్టి సారించిందని ప్రధాని అన్నారు. పెద్ద కలలు కనాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన ఆయన, 'మీ కల నా సంకల్పం, అది మోదీ హామీ' అని ఆయన అన్నారు.'గరీబీ హఠావో' అనేది గతంలో కేవలం నినాదం మాత్రమేనని, పథకాలు లబ్ధిదారులకు చేరలేదని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ ఉద్దేశం, విధానం, విధేయత స్పష్టంగా లేవని, అయితే తమ ప్రభుత్వ ఉద్దేశం స్పష్టంగా ఉందని అన్నారు. ప్రజలకు అధికారం ఇవ్వడమే విధానమని, దేశం పట్ల తమకు పూర్తి విధేయత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్రలోని 10,000 మంది లబ్ధిదారులకు పీఎం-స్వానిధి మొదటి, రెండవ విడతల పంపిణీని కూడా ఆయన ప్రారంభించారు.

# సుప్రీంలో సీఎం జగన్‌కు చుక్కెదురు



న్యూ ఢిల్లీ జనవరి 19, ( విభారె) ఏపీ సీఎం జగన్ రెడ్డికి అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని ఎంపీ రఘురామ కృష్ణంరాజు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఎంపీ రఘురామకు వ్యతిరేకంగా అనర్హత పిటిషన్ వేసినందునే ఆయన బెయిల్ రద్దు పిటిషన్ వేశారని జగన్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే ఈ కేసులో తాము రాజకీయ పరమైన అంశాల జోలికి పోవడం లేదని, కేవలం న్యాయపరమైన అంశాలనే పరిశీలిస్తామని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. జగన్ బెయిల్ రద్దు కేసు విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేసింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణలో జాప్యానికి కారణమేంటని, దీనికి బాధ్యులు ఎవరని సుప్రీం ధర్మాసనం ఈ సందర్భంగా ప్రశ్నించింది. డిశ్చార్జ్ పిటిషన్లను విచారించడానికి ఎందుకంత సమయం తీసుకున్నారని సీబీఐని అత్యున్నత న్యాయస్థానం నిలదీసింది.అయితే విచారణ జాప్యంలో, వాయిదాల విషయంలో తమకు ఎలాంటి సంబంధం లేదని సీబీఐ తరపు న్యాయవాది తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన జస్టిస్ సంజీవ్ ఖన్నా సీబీఐకి సంబంధం లేకపోతే వేరే ఎవరికి సంబంధం ఉంటుదని ప్రశ్నించారు. సీబీఐ, జగన్ కుమ్మక్కై కేసును జాప్యం చేస్తున్నారని ఈ సందర్భంగా పిటిషనర్ ఎంపీ రఘురామ తరఫు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ ఆరోపించారు. దీంతో గతంలో సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో హై ప్రొఫైల్ కేసుల విచారణను త్వరిత గతిన పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన ఆదేశాలు ఇచ్చిన అంశాన్ని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టులో ప్రస్తావించారు. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో జగన్ కేసుల విచారణ ఎంత త్వరగా తేలుతుందో చూద్దామని సుప్రీం ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతవరకు కేసుల విచారణను ఏప్రిల్ మొదటి వారానికి వాయిదా వేస్తున్నామని వెల్లడించింది. కాగా ఏపీ సీఎం జగన్ బెయిల్‌ను రద్దు చేయడంతో పాటు జగన్ అక్రమాస్తుల కేసులను వేరే రాష్ట్రానికి బదిలీచేయాలంటూ ఎంపీ రఘురామరాజు సుప్రీం కోర్టులో రెండు పిటిషన్లను దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది.

# బాబు బెయిల్ రద్దు పిటిషన్.. విచారణ వాయిదా



విజయవాడ ( విభారె) స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి బెయిల్ రద్దు పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.ఈ బెయిల్‌ను సవాల్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్ నేడు విచారణకు వచ్చింది. జస్టిస్ బేల ఎం. త్రివేది, జస్టిస్ పంకజ్ మిట్టల్‌తో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. కౌంటర్ దాఖలు చేసేందుకు బాబు తరపు న్యాయవాదులు సమయం కోరడంతో ఈ కేసును ధర్మాసనం ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.కంటి చికిత్స, ఇతరత్ర ఆరోగ్య సమస్యల దృష్ట్యా స్కిల్ కేసులో ఏపీ హైకోర్టు అక్టోబర్ 31వ తేదీన తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. ఆపై ఆ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మారుస్తూ నవంబర్ 20వ ఆదేశాలు ఇచ్చింది. అయితే.. బెయిల్‌పై ఏపీ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చే విషయంలో హైకోర్టు తన పరిధిని మీరిందని పేర్కొంటూ ఆ మరుసటిరోజే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది.పీ ప్రభుత్వం స్కిల్ కేసులో వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో నారా చంద్రబాబు నాయుడిని ప్రతివాదిగా చేర్చింది. ఈ ఎస్ఎల్‌పీ తేలేంత వరకు హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరింది. హైకోర్టు స్కిల్ కుంభకోణం లో సీఐడీ చేసిన ఆరోపణల పూర్వాపరాల్లోకి వెళ్లి చంద్రబాబుకు క్లీన్‌చీట్ ఇచ్చిందని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చింది.బెయిల్ మంజూరు సందర్భంగా హైకోర్టు తేల్చిన పలు అంశాలు వాస్తవ విరుద్ధం. ట్రయల్ సందర్భంగా కింది కోర్టును ప్రభావితం చేసేలా హైకోర్టు తీర్పు ఉంది. బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు ఏకంగా 39 పేజీల తీర్పు వెలువరించింది. బెయిల్ మంజూరు సందర్భంగా హైకోర్టు మినీ ట్రయల్ నిర్వహిం చింది. రికార్డుల్లో ఉన్న అంశాలకు విరుద్ధంగా హైకోర్టు తన నిర్ణయాన్ని వెలువరించింది. ఈ కేసులో హైకోర్టు తన పరిధిని అతిక్రమిం చిందిబెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా కేసు లోతుల్లోకి వెళ్లకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరిం చిందిహైకోర్టు చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను డిశ్చార్జ్ పిటిషన్‌ను విచారించినట్లు విచారించింది

# 21న బాధ్యతలు స్వీకరించనున్న షర్మిల

## రెండోరోజులపాటు ఏపిలో పర్యటించేలా షెడ్యూల్
## నేడు ఇడుపులపాయకు.. రేపు విజయవాడకు రాక



అమరావతి,జనవరి19 ( విభారె) : ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనుంది. ఈ మేరకు ఆమె పర్యటన షెడ్యూల్ ఖరారైంది. పిసిసి చీఫ్‌గా నియమితులు అయ్యాక ఆమె ఆంధ్రాకు రావడం ఇదే తొలిసారు. శనివారం ఆమె ఇడుపులపాయకు వస్తారు. ఆదివారం బాధ్యతలు స్వీకరిస్తారని తెలుస్తోంది. ఈ మేరకు 20, 21వ తేదీలలో షర్మిల ఏపీలో పర్యటించనున్నారు. ఈ నెల 20న హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 2 గంటలకు షర్మిల ఇడుపులపాయకు బయలు దేరుతారు. సాయంత్రం 4 గంటలకు వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించనున్నారు. రాత్రి అక్కడే బస చేయనున్న షర్మిల.. 21న కడప నుంచి ప్రత్యేక విమానంలో విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారు. విజయవాడలో ఉదయం 11 గంటలకు పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇటీవల ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో షర్మిల కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వైఎస్సార్టీపీని షర్మిల కాంగ్రెస్‌లో విలీనం చేశారు. కాంగ్రెస్‌లో చేరిన షర్మిలకు పార్టీ అధిష్టానం పెద్ద బాధ్యతలే అప్పగించింది. షర్మిలను ఏపీపీసీసీ చీఫ్‌గా కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. అంతకుముందు ఏపీసీసీ చీఫ్‌గా ఉన్న గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా అధిష్టానం నియమించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ...రాజకీయాల్లో అనూహ్య మలుపులు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణలో మొన్నటి వరకు సొంత పార్టీ నడిపిన షర్మిల వైఎస్సాఆర్ టీపీని కాంగ్రెస్ లో విలీనం చేశారు. షర్మిల నియామకంతో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రిగా, వైసీపీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉంటే...ఇటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా 21న షర్మిల బాధ్యతలు స్వీకరించబోతున్నారు. రెండు వేర్వేరు పార్టీలకు అన్నాచెల్లెళ్లు అధ్యక్షులుగా ఉండటంతో రాజకీయాలు రక్తి కట్టిస్తున్నాయి. 2019లో జగన్ అధికారాన్ని చేపట్టే వరకు....రాజకీయంగా షర్మిల అండగా నిలిచారు. మరికొన్ని రోజుల్లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలతోపాటు సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపడుతున్న షర్మిల ముందు అనేక సవాళ్లు ఉన్నాయన్న దానిపై జోరుగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడం, పార్టీకి దూరమైన నేతలను తిరిగి ఆహ్వానించడం,అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయడం, కేడర్‌కు తానున్నా అంటూ భరోసా కల్పించడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రాష్ట్రానికి చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడం ముఖ్యమైనవిగా చెప్పుకుంటున్నారు.

# దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్నిప్రమాదం..

## ఆరుగురు సజీవదహనం..
## మృతుల్లో మహిళలు సహా..

ఢిల్లీ: (ఆంధ్రరేఖ. ప్రతినిధి) దేశ రాజధాని ఢిల్లీలో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. పితంపుర జెడ్పీ బ్లాక్‌లోని నాలుగు అంతస్తుల ఇంట్లో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది.ఈ అగ్ని ప్రమాదంలో ఆరురుగు సజీవ దహనమయ్యారు. మరో వ్యక్తి గాయపడ్డారు. మృతుల్లో నలుగురు మహిళలు ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకు న్నారు. ఎనిమిది ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేశారు. ఏడుగురిని రక్షించి సమీప ఆస్పత్రికి తరలించారు. భవనం నుండి ప్రజల ను ఖాళీ చేయించి చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలిం చారు. చాలా మంది అపస్మారక స్థితిలో ఉన్నారని తెలిసింది .గురు వారం రాత్రి ఈ ప్రమాదం జరిగి ందని పోలీసులు తెలిపారు. నాలుగు అంతస్తుల భవనంలోని మొదటి అంతస్తులో మంటలు అంటుకున్నా యని, క్రమంగా మూడో అంతస్తుకు వ్యాపించాయని చెప్పారు. పొగలకు తోడు అగ్ని కీలలు చుట్టుముట్టడంతో ఆరుగురు సజీవ దహనం అయ్యారని, వారు రెండు వేర్వేరు కుటుంబాలకు చెందినవారిగా గుర్తించామన్నారు. మూడు ఫ్లోర్లను దట్టమైన పొగలు కమ్ముకున్నాయని చెప్పారు. పరిస్థితి అస్పష్టంగా మారింది. మొదటి అంతస్తులో ఉంటున్న ఉక్కు వ్యాపారి సుభాష్ జైన్ ఇంట్లో మంటలు చెలరేగినట్టుగా గుర్తించారు.పితాంపురలోని జెడ్‌పి బ్లాక్‌లో అగ్నిప్రమాదం గురించి రాత్రి 8 గంటలకు కాల్ రావడంతో ఎనిమిది ఫైర్ టెండర్లను సంఘటనా స్థలానికి పిలిపించారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# అంబర్‌పేటలో దారుణం..

హైదరాబాద్, జనవరి 19( విభారె) : పుట్టిన రోజు నాడే తీవ్ర విషాదం. హైదరాబాద్?లోని విద్యానగర్ ? జామై ఉస్మానియా స్టేషన్ పరిధిలో రైలు కింద పడి ఓ బాలుడు రమణ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. గురువారం అర్ధరాత్రి విద్యానగర్- జామియా ఉస్మానియా స్టేషన్ల మధ్య బలవన్మరణానికి పాల్పడినట్లు వెల్లడించారు. మృతి చెందిన బాలుడు అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని యువతిపై కత్తితో దాడికి పాల్పడినట్లు తెలిపారు. గత కొంతకాలంగా ప్రేమ పేరుతో ఒక బాలికను వేధిస్తున్నాడు. ఫోన్లో మెసేజ్



చేయడమే కాకుండా తరచూ వెంటపడి వేధించేవాడని తెలిసింది. బాధితురాలు ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో ట్యూషన్‌కు వెళ్లిన ఆమెను కత్తితో దాడిచేసి అతి కిరాతకంగా ప్రవర్తిం చాడు. ఈ ఘటన అంబర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరగడంతో ఈస్ట్ జోన్ డీసీపీ సాయిశ్రీ కీలక అంశాలను వెల్లడించారు.ఈ కేసును ప్రత్యేకంగా దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. బాగ్‌అంబర్‌పేట తురాబ్‌నగర్‌లో ఉండే బాధిత బాలిక, మృతి చెందిన బాలుడు ఒకే పాఠశా లలో పదో తరగతి చదువుకున్నారు. బాలిక తల్లి స్థానికంగా టైలరింగ్ పనిచేస్తూ జీవనం సాగించేవారు. ఆమె ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. టైలరింగ్ సామగ్రిని బాలుడి కుటుంబీకులు కొనుగోలు చేశారు.

# సంపాదకీయం

శనివారం 20-01-2024

## వాతావరణ సవాళ్లు....

ప్రస్తుత ప్రపంచానికి నూతన సవాల్‌గా వాతావరణ శరణార్థులు మారుతున్నారు. 2010 నుంచి ప్రపంచ వ్యాప్తంగా మంగోలియా నుండి మెక్సికో వరకూ, ఐస్ లాండ్ నుంచి సౌత్ ఆఫ్రికా వరకూ వాతావరణ శరణార్థులు పెరుగుతూ పలు దేశాల్లో నూతన సమస్యలకు కారణం అవుతున్నారు అని తెలుస్తోంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలకు సంబంధించి, అవిద్య, అనారోగ్యం, పోషకాహారం, ప్రాదేశిక సమగ్రతకు, రకరకాల వివక్షలకు, పేదరికం, మానవ హక్కుల సమస్యలకు వాతావరణ శరణార్థులే కారణం అవుతున్నారు. 2021 ఏప్రిల్ ఐక్యరాజ్యసమితి శరణార్థుల కమిషనర్ (యుయన్‌హెచ్‌ఆర్‌సి) డేటా ప్రకారం 2010 సంవత్సరం నుంచి 2 కోట్ల 15 లక్షలమంది వాతావరణ శరణార్థులుగా మారినట్లు చెబుతున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన "ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పీస్ (ఐఈపీ) అంచనా - 2018 ప్రకారం 2030 నాటికి 120 కోట్ల మంది వాతావరణ శరణార్థులుగా మారే అవకాశం ఉంది. దీనిని బట్టి వాతావరణ శరణార్థులు భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన సమస్యగా మారుతున్నారు... ప్రపంచ దేశాలు ఈ సమస్య పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలి. ఈ సమస్యను ముందుగా అంచనా వేసిన ఐక్యరాజ్యసమితి "గ్లోబల్ కాంపాక్ట్ ఆన్ సేఫ్" అనే ప్లాట్ ఫాం ఏర్పాటు చేసి, సుమారు 130 దేశాల్లో వాతావరణ శరణార్థుల నిమిత్తం బ్రాంచీలు ఏర్పాటు చేసింది. 2026 నాటికి వాతావరణ శరణార్థులు ఎక్కువగా మారుతున్న 22 దేశాలలో ఈ సమస్య పరిష్కారానికి కృషి చేస్తోంది.. అమెరికా-మెక్సికో మధ్య ఎక్కువగా శరణార్థులు మారుతున్నారు. మెక్సికో నుంచి అమెరికాకు గత కొన్నేళుగా వేల సంఖ్యలో వలసలు ఉంటున్నాయి. సెంట్రల్ అమెరికా నుంచి అమెరికా దేశానికి ఒక్క 2022లోనే 2 లక్షల 50 వేల మంది వలసబాట పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇటీవల కాలంలో ముఖ్యంగా కోవిడ్-19 అనంతరం శ్రీలంక, మాల్దీవులు, ఫిజీ నుంచి ఇతర దేశాలకు వలసలు పెరిగాయి. ఈ వలసలకు వాతావరణ మార్పులు, తుఫాన్లు, వరదలు, కరువులు, భూకంపాలు అగ్నిపర్వతాలు, విస్ఫోటనం, అడవుల దహనం, కొండలు గుట్టలు విరిగిపడటం, మంచు తుఫాన్లు, హరికేన్లు, ఎడారీకరణ, భూతాపం, సునామీలు వంటి ప్రకృతి విపత్తులే కారణమవుతున్నాయి. మానవ తప్పిదాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా యుద్ధాలు, వివక్షలు, అసమానతలు, గ్లోబల్ వార్మింగ్ వంటివి కూడా శరణార్థులుగా మారడానికి కారణం అవుతున్నాయి. ఉద్యోగ ఉపాధి లేకపోవడం, మహిళలు బాలికలపై అఘాయిత్యాలు, అవమానాలు, ప్రభుత్వాల విధానాలు కూడా వివిధ దేశాల నుంచి ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడానికి మారడానికి కారణం అవుతున్నాయి. ముఖ్యంగా వాతావరణం మార్పులను అదుపుచేయాలి. "కాప్" సదస్సుల్లో తీసుకున్న నిర్ణయాలు అన్ని దేశాలు తూ.చ తప్పకుండా అమలు చేయాలి. ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలు కర్బన ఉద్గారాల అదుపునకు చర్యలు చేపట్టాలి. అడవుల నరికివేత ఆపాలి. టూరిజం పేరుతో పర్యావరణానికి హాని చేయరాదు. విద్యుత్ కేంద్రాల ఏర్పాటుతో. కొండలు గుట్టలను అస్తవ్యస్తం చేయరాదు. జోషి మఠ్‌లో ఏమి జరిగిందో మనం అందరం ఇటీవల చూసాం. భూతాపం అదుపుచేయాలి. శిలాజ ఇంధన వాడకం తగ్గించాలి. ఈ-వెహికల్స్ వాడకం పెంచాలి. సైకిల్, నడక వంటి ప్రయాణాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. వాతావరణ శరణార్థులకు మానవ హక్కులను ప్రసాదించాలి. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ముఖ్యంగా ఆధునీకరణ పేరుతో జరుగుతున్న ప్రకృతి వనరుల ధ్వంసాన్ని ప్రపంచంలో ఉన్న అన్ని దేశాలు యుద్ధ ప్రాతిపదికన నియంత్రించకపోతే, భవిష్యత్తులో ఈ భూమి మీద మనుషులే కాదు ఏ రకమైన జంతుజాలం మనజాలదు అందరూ గ్రహించాలి.. ఇకనైనా సమిష్టిగా మంచి వాతావరణ ఏర్పాటుకు అందరూ కలిసి పనిచేయడమే మన అందరి బాధ్యత

## పొత్తు ఉన్నా లేకపోయినా ఆళ్లగడ్డ నుండి పోటీ చేస్తా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న భూమా కిషోర్ రెడ్డి

**పారువేట ఉత్సవాల్లో ప్రభుత్వ వైఫల్యం స్పష్టమైంది**
**21న పురందేశ్వరి పర్యటన విజయవంతం చేద్దాం: భూమా కిషోర్ రెడ్డి**

ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 19 విభారె న్యూస్ : బిజెపి టిడిపి జనసేన పొత్తు ఉన్న లేకపోయినా తాను ఆళ్లగడ్డ నుండి శాసన సభ్యునిగా పోటీ చేస్తానని తాలూకా బిజెపి బాధ్యతలు భూమా కిషోర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 21న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి నంద్యాలలోని సౌజన్య ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారని ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని ప్రతి బిజెపి కార్యకర్త ఈ సమావేశంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల కార్యాచరణ గురించి ఆమె అందరికీ దిశా దశ చేయనున్నారన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో 80% బూత్ కమిటీలు పూర్తయ్యాయన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి మీరు బిజెపి తరపున పోటీ చేస్తారా, పొత్తు ఉంటే మీరు పోటీ చేస్తారా అన్న విలేకరుల ప్రశ్నకు భూమా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ అవినీతితో కూరుకొని పోయిన వైకాపా ను ఓడగొట్టాలంటే అందరూ కలిసి పోటీ చేయడమే బాగుంటుందని సర్వేలు చెబుతున్నాయని, 2014లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడిగా కలిసి పోటీ చేశాయని, కేంద్ర బిజెపి నాయకత్వం నిర్ణయం మేరకే పొత్తు విషయం ఉంటుందన్నారు. కానీ ఆళ్లగడ్డ విషయానికి వస్తే పొత్తు ఉన్నప్పటికీ లేకపోయినప్పటికీ తాను బిజెపి తరపున పోటీ చేసేది తథ్యమన్నారు. మూడు రోజుల క్రితం అహోబిల దేవస్థానంలో పారువేట కార్యక్రమం సందర్భంగా నాయకుడు రామసుబ్బారెడ్డి మరణం తనను కలిచివేసిందన్నారు. పారువేట ఉత్సవానికి వేల సంఖ్యలో ప్రజలకు ఏదేని ఆరోగ్య సమస్యలు వస్తే 104, 108 వాహనాలను కూడా అక్కడ ఏర్పాటు చేయకపోవడం తో ప్రభుత్వ వైఫల్యం స్పష్టమైందన్నారు. అహోబిలం దేవస్థానం పరిధిలో పెద్ద ఎత్తున కార్యక్రమం జరుగుతుంటే ప్రథమ చికిత్స కోసం డాక్టర్లు అందుబాటులో లేకపోవడం చూస్తుంటే ప్రజల బాగోగులు చూసుకోవాల్సిన నాయకులు అక్కడ సౌకర్యాలను పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రోటోకాల్ కోసం కొట్టుకుంటున్నారు తప్పా ఇలాంటి ఉత్సవాలు జరిగేటప్పుడు ముందు రోజు సమీక్ష చేసుకోవాల్సిన విషయం తెలియదా అని ఆయన ప్రశ్నించారు. బల ప్రదర్శన కోసం అహోబిల క్షేత్రాన్ని ఎంచుకున్నట్టుగా తేటతెలమైందన్నారు. అహోబిలం ఘటనలో ఎమ్మెల్యే వైఫల్యం కనబడుతోంది అన్నారు. ఓట్ల కోసం దొంగ నాటకాలు ఆడుతూ మీ దగ్గరకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భూమా కిషోర్ రెడ్డి సూచించారు

## వచ్చే ఎన్నికల తరవాత జగన్ ఔట్

**కొడాలి నాని సహా అందరూ కనుమరుగే**
**దొంగోట్ల నమోదులో ఫిర్యాదులు చేస్తూనే ఉంటాం**
**టిడిపి నేత బోండా ఉమ ఆరోపణలు**

అమరావతి,జనవరి19 : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి సహా కొడాలి నాని వంటి వారు కూడా వచ్చే ఎన్నికల తరవాత కనుమరుగై పోతారని వైసీపీపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు బోండా ఉమా మహేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రానున్నది టిడిపి ప్రభుత్వం అని, రాక్షస ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ రెడ్డి, సజ్జల ఆదేశించారని తప్పులు చేసే అధికారులకు ఐఏఎస్ అధికారి గిరీశాకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఎన్నికల అనంతరం జగన్ రెడ్డి దేశం విడిచి పోతారని.. అతన్ని నమ్ముకొని తప్పులు చేసే అధికారులు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి పాలన ఉండేది కేవలం 83 రోజులే అని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత ఆదుకుంటాం.... రక్షిస్తామన్న ఏ నాయకుడు కనిపించడనే వాస్తవం అధికారులు గ్రహిస్తే మంచిదని ఆయన హితవుపలికారు. తిరుపతి ఉపఎన్నికలో ఆర్వోగా నాడు చేసిన తప్పులకు, నేడు కలెక్టర్‌గా ఉన్న గిరీశా సస్పెండ్ అయ్యారన్నారు. అతనితో పాటు మంత్రిపెద్దిరెడ్డి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను కూడా ఎన్నికల సంఘం శిక్షించాలని డిమాండ్ చేశారు. మంత్రి, ఇద్దరు ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వెంటనే విచారణ చేపట్టాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామన్నారు. గిరీశాను సస్పెండ్ చేసినట్టే ప్రతాపరెడ్డి, రిష్వంత్ రెడ్డి, హరినారాయణ, పరమేశ్వర్ రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు. ఎవరి ఆదేశాలతో దొంగ ఓట్లు సృష్టిస్తున్నారో, అర్హుల ఓట్లు తొలగిస్తున్నారో, ఇష్టానుసారం ఫామ్-7లు ఎందుకు దుర్వినియోగం చేస్తున్నా రో అన్ని ఆధారాలు సేకరిస్తున్నామని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చే వరకు తప్పులు చేస్తున్న అధికా రులపై ఫిర్యాదు చేస్తూనే ఉంటామన్నారు. సీఐలు, డీఎస్పీలు, ఆర్డీవోలు, ఎస్పీలు, కలెక్టర్లుగా ఉంటూ నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ఏ ఒక్కరినీ వదిలిపెట్టమని టీడీపీ నేత హెచ్చరించారు. కొడాలి నానీ వేస్ట్ ఫెలో అని.. అహంకారపు పొరలు కమ్మి టీడీపీ సభకు వచ్చిన జనం నానీకి కనిపించడం లేదని మండిపడ్డారు. రా.. కదలిరా సభకు వచ్చిన లక్షమందికి పైగా జనాన్ని చూసి కొడాలినానీ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారన్నారు. 83 రోజుల తర్వాత జగన్ రెడ్డి, సజ్జల, పెద్దిరెడ్డి సహా ఎవరూ కనిపించరని బోండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యలు చేశారు.

## వారసత్వ సబ్ కలెక్టర్ బంగ్లాకు 'కొత్త' శోభ

**ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 19 - అభివృద్ధి లేదని విష ప్రచారం చేసే ప్రతిపక్షాలకి నంద్యాల జిల్లాలో పునరుద్ధరించిన వారసత్వ సబ్ కలెక్టర్ కార్యాలయ భవన పునర్ నిర్మాణం సమాధానమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. 1896లో కట్టిన సబ్ కలెక్టర్ భవనం, ఆ తర్వాత స్వాతంత్ర్యానికి పూర్వం 1915లో బ్రిటీష్ హయాంలో మరమ్మతుల పనులు చేశారన్నారు. ఆ తర్వాత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అసాంఘీక కార్యకలాపాలకు , కంపచెట్లకు, కుక్కలు, పందులకు ఆవాసంగా పూర్తిగా కూలిపోయే స్థితికి భవనం చేరిన సంగతి నంద్యాల ప్రజలకు తెలుసన్నారు. ఇన్నేళ్ల తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయ భవనాన్ని పునర్నిర్మాణం చేసిందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలో ఆయన ఈ భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కేవలం రూ.కోటితో 6వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆర్ అండ్ బీ శాఖ అద్భుతంగా నిర్మించిందన్నారు. భవనం చుట్టూ 5 ఎకరాల స్థలానికి సంబంధించి ల్యాండ్ స్కేపింగ్ ద్వారా తోటలా మార్చనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. అభివృద్ధి ఏదని అవగాహన లేకుండా ప్రశ్నించేవారికి ఈ భవన నిర్మాణం నిలువెత్తు నిదర్శనమన్నారు. జిల్లా ఏర్పాటైన వెంటనే అనేక ఇబ్బందుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ నేతృత్వంలో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన అందించడాన్ని మంత్రి బుగ్గన అభినందించారు. అందులో భాగంగా భవన నిర్మాణాలు చేపట్టి సహకరించిన జిల్లా యంత్రాంగం సహా ఆర్ అండ్ బీ శాఖ కృషిని మెచ్చుకున్నారు. నాలుగేళ్లలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులునాలుగేళ్లలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తిచేసిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. రూ.500 కోట్లతో నంద్యాలలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసి అభివృద్ధికి చిరునామాగా మార్చామన్నారు. నంద్యాల నుంచి కొల్హాపూర్, ఆత్మకూరు మీదుగా హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి, నంద్యాల నుంచి వైఎస్ఆర్ జిల్లాలోని జమ్మలమడుగుకు నేషనల్ హైవే, డోన్ నియోజకవర్గంలో జాతీయ రహదారి వంటి వేలకోట్ల ప్రాజెక్టుల పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టును 1 టీఎంసీ సామర్థ్యం పెంచడమే కాకుండా, గతంలో ఎన్నడూ లేని విధంగా 3 టీఎంసీల నీటిని గాజులదిన్నెకు ఈ ప్రభుత్వం కేటాయింపులుచేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. కర్నూలు నగరానికి తాగునీటి ఇబ్బంది రాకుండా వన్ టౌన్ లో రూ.130 కోట్లతో మురికి నీటిని శుద్ధి చేసే ఎస్టీపీని ఏర్పాటు చేశామన్నారు. వందలాది కోట్లతో కర్నూలులో రహదారులు నిర్మించామన్నారు. రూ.130 కోట్లతో కర్నూలులోని జగన్నాథ గట్టుపై జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు త్వరలోనే సీఎం జగన్ భూమిపూజ చేసేందుకు కసరత్తు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి,నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి,నంద్యాలఎంఎల్సీఇసాక్ బాష,జలవనరుల శాఖ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ సలహాదారు హబీబుల్లా, జెడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, డీఆర్వో పుల్లయ్య, ఆర్డీవో శ్రీనివాస్, ఆర్ అండ్ బీ జిల్లా ఇంజినీర్ ఏ.వి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెండుగా చీలనున్న వైఎస్ కుటుంబం

కడప, జనవరి 19 , వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయ ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పునర్‌వైభవాన్ని తెచ్చేందుకు బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏపీలో రాజకీయం అనూహ్యంగా మారిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏపీలో జీరో. నిజానికి కాంగ్రెస్ లేదు కానీ కాంగ్రెస్ క్యాడర్ అంతా పటిష్టంగా ఉంది. కాకపోతే ఆ క్యాడర్ అంతా జగన్మోహన్ రెడ్డి వైపు ఉంది. వైఎస్ జగన్ సొంత పార్టీ పెట్టుకోవడం కాంగ్రెస్ కు నాయకత్వ అంటూ లేకపోవడంతో క్యాడర్ అంతా జగన్ వైపు వెళ్లిపో?యరు. కాంగ్రెస్‌కు మద్దతుగా ఉన్న వర్గాలే ఇప్పుడు వైసీపీకి మద్దతుగా ఉంటున్నాయి. ఈ క్రమంలో షర్మిల కాంగ్రెస్ పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తెచ్చేందుకు రంగంలోకి దిగారు. అంటే నేరుగా తన అన్న పెట్టిన వైఎస్అర్ కాంగ్రెస్ ను కాంగ్రెస్‌గా మార్పు చేయాలన్న లక్ష్యంతో దిగుతున్నారు. తెలంగాణ రాజకీయాల్లో షర్మిల అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ సాధ్యం కాలేదు. కానీ రాజకీయాల్లో అడుగు పెట్టిన తర్వాత బలం ఎక్కడ ఉందో చూసుకుని అక్కడ బరిలోకి దిగడం వ్యూహం. షర్మిల ఆ వ్యూహాన్ని పక్కాగానే అందుకున్నారు. తండ్రి బలోపేతం చేసిన పార్టీనే అందుకు ఆయుధంగా మలుచుకుంటున్నారు. అయితే షర్మిలకు నల్లేర మీద నడక కాదు.. ఎన్నో సవాళ్లను అధిగమించాల్సి ఉంటుంది. ఆ విషయం ఆమెకు తెలియక కాదు. కానీ అన్నింటినీ ఆలోచించిన తర్వాతనే ఆమె రంగంలోకి దిగి ఉంటారు. షర్మిల తెలంగాణలో పార్టీ పెడతారని ఎవరూ అనుకోలేదు. ఎందుకంటే ఆ ఆలోచనే కాస్త విభిన్నంగా ఉంది. అందుకే అందరూ ఆశ్చర్యపోయారు. అసలు చాన్సే ఉండదని ఎంతో మంది చెప్పి ఉంటారు. కానీ షర్మిల తన ప్రయత్నాల్లో లోపం రానీయలేదు. మూడు వేల కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి చేశారు. తెలంగాణ రాజకీయాల్లో స్పేస్ లేకపోవడంతో షర్మిల ప్రయత్నాలు ఫెయిల్ అయ్యాయి. కానీ ఆమె పట్టుదల మాత్రం రాజకీయవర్గాలను ఆశ్చర్య పరిచింది. ఏ మాత్రం అనుకూలంగా లేని పరిస్థితుల్లో ఆమె చూపించిన పట్టుదల ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చూపిస్తే ఖచ్చితంగా ప్రభావం చూపిస్తుందని ఎక్కువ మంది భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు తీసుకుంటే తాను ప్రధానంగా పోరాడాల్సింది సోదరుడు జగన్ పైనేనని షర్మిలకు తెలియనిదేమీ కాదు. అన్నీ ఆలోచించే షర్మిల రంగంలోకి దిగి ఉంటారు. అందుకే మొహమాటాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని భావిస్తున్నారు. ప్రభుత్వ తీరుపై విరుచుకుపడే అవకాశాలు ఉన్నాయని చెప్పుకోవచ్చు. షర్మిల ఇప్పుడు బాధ్యతలు చేపట్టారు కానీ.. ఆమెకు సమయం చాలా తక్కువ ఉంది. మరో నెలలో ఎన్నికల షెడ్యూల్ వచ్చే చాన్స్ ఉంది. మహా అయితే నెలన్నర సమయం ఉంది. మార్చి పదో తేదీకి ఎట్టి పరిస్థితుల్లో ఎన్నికల షెడ్యూల్ వస్తుంది. ఆ తర్వాత తొలి విడతలోనే ఎన్నికలు పూర్తయిపోతాయి. అంటే గట్టిగా రెండు నెలలు మాత్రమే షర్మిలకు సమయం ఉంది. ఈ లోపు కాంగ్రెస్ ఎంతగా పుంజుకునేలా చేస్తే ఆమె రాజకీయ జీవితానికి అంత భరోసా వస్తుంది. అందుకే..షర్మిల ఈ రెండు నెలలు తీవ్రంగా పోరాడే అవకాశం ఉంది. షర్మిల రాజకీయంగా బలపడాలంటే ముందు సొంత గడ్డపై గట్టి పట్టు సాధించాలి. అంటే కడప జిల్లాలో ఆమె తనదైన ముద్ర వేయాల్సి ఉంటుంది. ఎన్నికల్లో పోటీ చేయకపోతే ఎంత రాజకీయం చేసిన వృధా అవుతుంది. ఆ విషయం ఆమెకు తెలుసు. అందుకే వచ్చే ఎన్నికల్లో కడప పార్లమెంట్ లేదా పులివెందుల అసెంబ్లీ నుంచి పోటీ చేయడానికి రెడీ అయినట్లుగా తెలుస్తోంది. అదే సమయంలో మరో సోదరి , వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీతను కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నిస్తున్నారు. తండ్రిని హత్య చేసిన వారిపై అలుపెరగని న్యాయపోరాటం చేస్తున్న ఆమె రాజకీయ రంగంలోనూ తేల్చుకోవాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. నిజానిక సునీత డాక్టర్ గా ఉన్నారు కానీ ఎప్పుడూ రాజకీయాల గురించి ఆలోచించలేదు. ఎప్పుడూ మీడియా ముందుకు కూడా రాలేదు. కానీ తండ్రి హత్య తర్వాత ఆమె అసామాన్యంగా పోరాడుతున్నారు. కుటుంబంలో కూడా మద్దతు రావడంతో ఆమె రాజకీయాల్లోనూ అడుగు పెట్టాలని అనుకుంటున్నారు.

## కడప నుంచి షర్మిల పోటీ

కడప, జనవరి 19, రి కొన్ని నెలల్లో ఆంధ్ర ప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో పులివెందులో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. పులివెందుల అసెంబ్లీ బరిలో మాజీ మంత్రి వివేకా సతీమణి సౌభాగ్యమ్మ ఉండబోతున్న తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచిపోటీచేయించాలనివివేకా కుటుంబసభ్యులు,అభిమానులు భావిస్తున్నట్లు సమాచారం. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వివేకా కుమార్తె సునీత ఆ దిశగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇదే ఆలోచనలో కొందరు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేస్తున్న వివేకా అభిమానులు. సీఎం జగన్ పై పోటీ చేసేందుకు సౌభాగ్యమ్మే దీటైన అభ్యర్థని వివేకా అనుచరులు బావిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు.మరికొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్నాయి. ఎంపీలుగా ఎవరెవరు పోటీ చేస్తారనేదానిపై ప్రజల్లోఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తూ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో తన పార్టీని విలీనం చేసిన వైఎస్షర్మిలకు తాజాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రకాంగ్రెస్అధ్యక్షురాలుగా నియమిస్తూకాంగ్రెస్నిర్ణయం తీసుకుంది.

# ముద్రగడ టు వంగవీటి



### ఆపరేషన్ ఆకర్షలో వైసీపీ తడబాటు

విజయవాడ, జనవరి 19, ఎన్నికలు ముంచుకు వస్తున్న సమయంలో ఏపీలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైసీపీ బలోపేతం, విపక్ష పార్టీలకు కౌంటర్ ఇచ్చేందుకు చేస్తున్న ప్రయత్నాలు రివర్స్ అవుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన, టీడీపీ పొత్తులు గేమ్ ఛేంజర్ గా మారబోతున్నాయన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది. ముఖ్యంగా కాపు సామాజికవర్గం మొత్తం ఏకతాటిపైకి వస్తుందన్న సంకేతాలు బలపడుతూండటంతో వైఎస్ఆర్సీపీ అధినేత సీఎం జగన్ బలమైన కాపు నేతల్ని పార్టీలో చేర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. కానీ అన్ని ప్రయత్నాలు విఫలమవుతున్నాయి. జనసేన పార్టీకి, పవన్ కల్యాణ్‌కు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా క్రికెటర్ అంబటి రాయుడును పార్టీలోకి తీసుకోవాలని అనుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యంతో సీఎం జగన్‌కు వ్యాపార సంబంధాలు ఉన్నాయి. చెన్నై సూపర్ కింగ్స్ అధినేత శ్రీనివాసన్ కొన్ని జగన్ అక్రమాస్తుల కేసుల్లో నిందితడిగా ఉన్నారు. ఈ క్రమంలో ఉన్న సంబంధాలను ఉపయోగించుకుని అప్పటికీ ఐపీఎల్ లో ఆడుతున్న అంబటి రాయుడును రాజకీయాల్లోకి ఆకర్షించినట్లుగా తెలుస్తోంది. ఐపీఎల్‌లో కీలక మ్యాచ్‌లు ఆడుతున్న సమయంలోనే రెండు, మూడు సార్లు తాడేపల్లికి వచ్చి సీఎం జగన్ తో సమావేశం అయ్యారు. తర్వాత సీఎస్కే కప్ గెలిచిన సందర్భంలో ఆ కప్‌ను తీసుకొచ్చి సీఎం జగన్‌కు చూపించారు. ఐపీఎల్ ముగిసినప్పుడే తన కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రాయుడు.. ఆ తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం పర్యటను చేశారు. గుంటూరు పార్లమెంట్ స్థానం టార్గెట్ గా ఆయన ఆ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటనలు చేశారు. ఆయన పర్యటనను ఐ ప్యాక్ సభ్యులు కోఆర్డినేట్ చేశారని ఇమేజ్‌ను బిల్డ్ చేసే ప్రయత్నాలు చేశారని వైసీపీ వర్గా?లు చెబుతాయి. తర్వాత ఆయన అధికారికంగా వైసీపీలో చేరారు. కానీ పది రోజులకే రాజీనామా చేశారు. నిజానికి అంబటి రాయుడుతో పవన్ కల్యాణ్ ప్రభావానికి కొంత చెక్ పెట్టవచ్చని అనుకున్నారు. కానీ వైసీపీకి రాజీనామా చేసిన కొద్ది రోజులకే పవన్ కల్యాణ్ ను కలిసిన అంబటి రాయుడు తమ వేవ్ లెంగ్త్ కలిసిందని ప్రకటించారు. పవన్ కల్యాణ్‌తో కలిసి పని చేస్తానని కూడా చెప్పారు . దీంతో అంబటి రాయుడు ప్రయోగం వైసీపీకి వికటించినట్లయింది. ఇక పవన్ కల్యాణ్‌తోనే ఢీ అంటే ఢీ అన్నట్లుగా సవాళ్లు చేసిన ముద్రగడ పద్మనాభం ద్వారా పవన్ ప్రభావాన్ని తగ్గించి కాపు ఓట్లలో చీలిక తేవాలని సీఎం జగన్, వైసీపీ వ్యూహకర్తలు వైసిన ప్రణాళికలు కూడా రివర్స్ అయ్యాయి. నిజానికి ముద్రగడ పద్మనాభం వైసీపీకి చాలా దగ్గర. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకు వెళ్లడం ద్వారా ఆయన ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచగగలిగారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముద్రగడ కాపు రిజర్వేషన్ల గురించి మాట్లాడి వైసీపీ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టలేదు. పైగా ఉద్యమం నుంచి వైదొలుగుతున్నానని ప్రకటించారు. పవన్ కల్యాణ్‌తో సవాళు కూడా చేశారు. వారాహి యాత్ర సందర్భంగా తనపై పోటీ చేయాలని పవన్ కు ముద్రగడ సవాల్ చేశారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డిపై పవన్ చేసిన విమర్శలను తాను తిప్పికొట్టారు. ఇక వైసీపీలో చేరడం ఖాయమని అనుకున్నారు. జనవరి ఒకటో తేదీన ప్రకటిస్తారని అనుకున్నారు. ఏమయిందో కానీ ముద్రగడ కూడా వైసీపీలో చేరేది లేదని ప్రకటించారు. అంతే కాదు అయితే టీడీపీ లేకపోతే జనసేనలో చేరుతాను కానీ వైసీపీలోకి వచ్చే ప్రశ్న లేదని ప్రకటించారు. టీడీపీ అంటేనే అగ్గిమీద గుగ్గిలం అయ్యే ముద్రగడ.. టీడీపీలో అయినా చేరుతానని చెప్పడం వాతావరణంలో వచ్చిన మార్పును సూచిస్తోంది. ఆయన ఏ పార్టీలో చేరుతారో ఇంకా క్లారిటీ రాలేదు కానీ.. వైసీపీకి మాత్రం దూరమయ్యారు. ముద్రగడకు కాపుల్లో ఉన్న ఇమేజ్ ను.. జనసేన ప్రభావాన్ని తగ్గించడానికి ఉపయోగించుకుందామని చేసిన ప్రయత్నాలు విఫలమయ్యారు.అంబటి రాయుడు, ముద్రగడ పద్మనాభం మాత్రమే కాదు కాపు సామాజికవర్గంలో పలుకుబడి ఉన్న వంగవీటి రాధాను పార్టీలో చేర్చుకునేందుకు వైసీపీ హైకమాండ్ ప్రయత్నించింది. మాజీ మంత్రి కొడాలి నాని ద్వారా పూర్తి స్థాయి ప్రయత్నాలు చేసింది. అడిగిన సీటు కేటాయించడంతో పాటు మరిన్ని ప్రయోజనాలు కల్పిస్తామని ఆఫర్లు ఇచ్చినట్లుగా చెబుతున్నారు. కానీ వంగవీటి రాధాకృష్ణ వీటన్నింటినీ తోసి పుచ్చారు. తెలుగుదేశం పార్టీని వీడేది లేదన్నారు. నిజానికి వంగవీటి రాధాకృష్ణను వైసీపీ అధినేత జగన్ 2019 ఎన్నికల సమయంలో వద్దనుకున్నారు. తాను వదిలి పెడితే గాలికి కొట్టుకుపోతావని ఆయన హెచ్చరించారని ఆత్మగౌరవాన్ని కించపరిచారని వంగవీటి రాధాకృష్ణ పార్టీకి రాజీనామా చేసినప్పుడు ఆరోపించారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. అందుకే స్వయంగా దూతల్ని పంపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మధ్య కాలంలో చాలా సార్లు వంగవీటి వైసీపీలో చేరుతారన్న ప్రచారం జరిగింది. వంగవీటి రాధాకృష్ణకు కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ మంచి మిత్రులు. ఏదో సందర్భంలో కలిసినప్పుడు ఫోటోలు బయటకు వస్తున్నాయి. అలా వచ్చినప్పుడల్లా పార్టీ మార్పు ప్రచారం జరుగుతోంది . కానీ రాజకీయంగా లో ప్రోఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తున్న వంగవీటి రాధా .. రూమర్స్ వచ్చినప్పుడల్లా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు.టిక్కెట్ల కసరత్తులో భాగంగా కొంత మంది కాపు నేతలకు సీఎం జగన్ టిక్కెట్లు నిరాకరిస్తున్నారు. దీంతో గోదావరి జిల్లాల్లోని కీలకమైన కాపు నేతలు పార్టీకి దూరమవుతున్నారు. జ్యోతుల చంటిబాబు, పెండెం దొరబాబు వంటి వారు తమ దారి తాము చూసుకుంటామని ఇప్పటికే ప్రకటించారు. గుడివాడ అమర్నాథ్‌కు టిక్కట్ ప్రకటించకుండా త్రిశంకు స్వర్గంలో ఉంచారు. కాపు నేతల విషయంలో వైసీపీ హైకమాండ్ ధోరణి సరిగ్గా లేదన్న ప్రాచరం జరుగుతోంది. అదే సమయంలో పవన్ కల్యాణ్ కాపు సామాజికవర్గ పెద్దలను ఉద్దేశించిన రాసిన లేఖ కూడా హైలెట్ అవుతోంది. తనను తిట్టిన వారికి కూడా ఎప్పుడు వచ్చినా జనసేన తలుపులు తెరిచే ఉంటాయని ఆ లేఖలో ఆఫర్ ఇచ్చారు . ఇది కూడా వైసీపిలో ఆదరణ దక్కని కాపు వర్గ నేతలకు మంచి ఆఫర్ లా కనిపిస్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఎలా చూసినా కీలకమైన కాపు పెద్దల్ని పార్టీలో చేర్చుకుని జనసేన పార్టీ ప్రాబల్యం వీలైనంత వరకూ తగ్గించాలని..కాపు ఓట్లలో చీలిక తీసుకు రావాలని వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు పూర్తిగా ఫెయిలవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

## షర్మిల బలప్రదర్శన

కడప, జనవరి 19, ఏపీ పీసీసీ చీఫ్ గా త్వరలోనే బాధ్యతలు తీసుకునేందుకు వైఎస్ షర్మిల సిద్ధమవుతున్నారు. ఈ నెల 22 తర్వాతే ఆమె బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. వైఎస్ఆర్ సమాధి సందర్శించి బాధ్యతలు తీసుకోనున్నారు షర్మిల. కడపకు వెళ్లే సమయంలో భారీ బలప్రదర్శన చేయాలని యోచిస్తున్నారు. పార్టీల సీనియర్లను అనుకూలంగా మార్చుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఇప్పటికే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు.ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఎంపికైన షర్మిల.. వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఈ నెల 22న బాధ్యతలు స్వీకరించడానికి సిద్ధం చేసుకుంటున్నారు. ఈలోగా మరోసారి ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలిసి, తేదీని ఫిక్స్ చేసుకునే దిశగా వైఎస్ షర్మిల యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నారు. అయితే, విజయవాడలో ఆంధ్రరత్న భవన్ లో పీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టడానికి ముందుగానే వైఎస్ఆర్ స్మృతివనం దగ్గరికి వెళ్లి వైఎస్ ఘాట్ కి నివాళి అర్పించనున్నారు షర్మిల. దీనికి సంబంధించి ఏర్పాట్లు కూడా చేసుకుంటున్నారు. ఒక్క కడప జిల్లా నుంచే కాకుండా పక్కనే ఉన్న కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి కూడా భారీగా జనసమీకరణ చేయటానికి, భారీ ప్రదర్శనగా వైఎస్ఆర్ సమాధి దగ్గరికి వెళ్లేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందిస్తున్నారు షర్మిల.పీసీసీ అధ్యక్షురాలిగా ఎంపికయ్యాక మొదటి కార్యక్రమానికి భారీ జనసమీకరణ చేపట్టాలనే నిర్ణయానికి షర్మిల వచ్చారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని తన సన్నిహితులతో చెప్పారు షర్మిల. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ, కాంగ్రెస్ పార్టీలో ఆయన ఎదిగిన విధానం, ఒక సామాన్య కార్యకర్త స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయికి ఏ విధంగా ఎదిగారు? ఎంతమందిని రాజకీయపరంగా పైకి తీసుకొచ్చారు? అనే అంశాలను మరోసారి షర్మిల గుర్తు చేసుకునే అవకాశం ఉంది.దీంతో పాటు కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లను తనదారిలోకి తీసుకొచ్చే దిశగా షర్మిల వ్యూహం రచిస్తున్నారు. షర్మిలకు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు ఇవ్వొద్దు అని హర్షకుమార్ లాంటి కొంతమంది సీనియర్లు బహిరంగంగానే ప్రకటనలు చేసిన సంగతి తెలిసిందే. అలాంటి అసంతృప్తవాదులను, సీనియర్లను తన దారిలోకి తెచ్చుకునేలా, తనపై ఉన్న వ్యతిరేకతను పూర్తిగా పోగొట్టుకునేలా షర్మిల యాక్షన్ ప్లాన్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. వారితో కలిసి ఏపీలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చే దిశగా అడుగులు వేయటానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నారు షర్మిల

## దావోస్ కు ఎందుకు దూరం

విజయవాడ, జనవరి 19,ఏపీకి కొత్త పరిశ్రమలు రావడం లేదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. దీనిపై అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గత ఎన్నికలకు ముందు రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గధామంగా మారుస్తామని జగన్ ప్రకటించారు. పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. కానీ కొత్త పరిశ్రమలు రాలేదు. ఉన్న పరిశ్రమలు తరలిపోయాయి. పెట్టుబడులను ఆహ్వానించడంలో జగన్ సర్కార్ దారుణంగా వైఫల్యం చెందినట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు నుంచి ఆహ్వానం వచ్చినా జగన్ సర్కార్ పెద్దగా పట్టించుకోవడం లేదు. ప్రపంచ దేశాలు హాజరవుతాయి. పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకుంటాయి. అయితే జగన్ సర్కార్ ఈ ఐదేళ్లలో ఒకే ఒకసారి ఈ సదస్సుకు హాజరైంది. 2022లో జగన్ ప్రత్యేక విమానంలో దావోస్ వెళ్లారు. అయితే లండన్ లో ఉన్న తన కుమార్తెలను చూసేందుకు అప్పట్లో ఈ ట్రిప్ ప్లాన్ చేశారని అప్పట్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అప్పుడు కూడా తన స్నేహితుడు అదాని, అస్మదీయ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ తో ఒప్పందాలకు మాత్రమే పరిమితమయ్యారు. అంత దానికి దావోస్ వరకు వెళ్లాలా? అన్న ప్రశ్న ఉత్పన్నమైంది. విపక్షాలు సైతం టార్గెట్ చేసుకున్నాయి.గత సంవత్సరం దావోస్ సదస్సుకు ఏపీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఆహ్వానం అందింది. అయితే దావోస్ లో విపరీతంగా చలి ఉండడం వల్ల అక్కడకు వెళ్లలేకపోతున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పుకొచ్చారు. మైనస్ 14 డిగ్రీల ఎముకల కొరికే చలిలో స్నానం చేయడం కష్టమని బదులిచ్చారు. దీనిపై విస్మయం వ్యక్తం అయ్యింది

## నిడదవోలులో నిలిచేది ఎలా

ఏలూరు, జనవరి 19, తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా చెప్పుకునే నియోజకవర్గాల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలు ఒకటి. 2009లో శేషారావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో సైతం మరోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. అంతటి బలమైన టీడీపీ కేడర్ ఉండి కూడా 2019 ఎన్నికల్లో అక్కడ టీడీపీ ఓటమిపాలైంది. 2019లో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసిన జి. శ్రీనివాస నాయుడు 21 వేల 600 పైచిలుకు ఓట్ల మెజారిటీతో సిట్టింగ్ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావుపై గెలుపొందారు.నియోజకవర్గంలో నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మూడు మండలాలు కలిపి సుమారు రెండు లక్షల ఐదు వేల మంది ఓటర్లు ఉన్నారు. కమ్మ సామాజికవర్గ ఆధిపత్యం నియోజకవర్గంలో అధికంగా కనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుందుల సత్యనారాయణ ప్రస్తుతం టికెట్ కోసం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారట. దీంతో ఇద్దరు నేతలు నియోజకవర్గం పై ఫోకస్ పెంచారు. 2019లో సైతం కుందుల సత్యనారాయణ నిడదవోలు టిడిపి టికెట్ ను ఆశించారు. ఆ సమయంలో టీడీపీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే బూరుగుపల్లికే జై కొట్టింది. అయినా కుందుల పార్టీని వీడకుండా సైలెంట్‌గా ఉండిపోయారు. 2019 ఓటమి అనంతరం మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి కొంతకాలం అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు.దాదాపు మూడు సంవత్సరాల పాటు టీడీపీ నాయకులు కానీ, కార్యకర్తలకు కానీ బూరుగుపల్లి అందుబాటులో లేరు. పార్టీ ఓటమికి ఆయనే కారణం అంటూ అప్పట్లో సొంత పార్టీ నేతలే బూరుగుపల్లిపై బహిరంగ విమర్శలకు చేశారు. అదేవిధంగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం బూరుగుపల్లి కృషిచేయలేదని విమర్శలు సొంత పార్టీ నేతల్లోనే ఉన్నాయి. అదేవిధంగా 2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుకను అడ్డుపెట్టుకుని కోట్లాది రూపాయలు బూరుగుపల్లి సంపాదించారని ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపించాయి. అంతేకాక పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తల విషయంలోనూ బూరుగుపల్లి చిన్న చూపు చూశారని, ఆ కారణం చేతనే 2019లో నియోజకవర్గ ప్రజలు వైసీపీకి పట్టం కట్టారని భావిస్తున్నారు. అదే సమయంలో బూరుగుపల్లి బ్రదర్స్ లో టికెట్ కోసం జరిగిన ఫైట్ సైతం టీడీపీ ఓటమికి కారణమైందని ఇప్పటికీ ఆ పార్టీ నేతలు చెప్పుకుంటారు.అయితే ఇటీవల మళ్లీ బూరుగుపల్లి యాక్టివ్ అయ్యారు. టీడీపీ ? జనసేన పొత్తు నేపథ్యంలో మరొకసారి తనకు నిడదవోలు నియోజకవర్గం నుంచి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. అధిష్టానం మాత్రం ఈ వ్యవహారంలో ఆచితూచి అడుగులు వేస్తుందట. ఎందుకంటే 2019 ఓటమి అనంతరం బూరుగుపల్లి సైలెంట్ అయిన సమయంలో నియోజకవర్గంలో పార్టీ బాధ్యతలు తన భుజస్కందాలపై వేసుకుని కుందుల సత్యనారాణ ముందుకు నడిపించారని ఆయన వర్గం నేతలు చెబుతున్నారు. అంతేకాక అన్నీ తానై టీడీపీ అధిష్టానం ప్రతిష్టాత్మంగా చేపట్టిన అన్ని పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్ళటంతో పాటు.. నియోజకవర్గంలో టీడీపీకి పూర్వవైభవం తీసుకురావడానికి ఎంతగానో కుందుల ప్రయత్నించారనీ ఆయన వర్గం నేతలు అంటున్నారు. ఈసారి తప్పకుండా కుందులకే టికెట్ ఇవ్వాలని ఆయన వర్గం నేతలు పట్టుబడుతున్నారు. దాంతో ఇరు నేతల్లో ఎవరి వైపు టీడీపీ అధిష్టానం మొగ్గు చూపుతుందనే చర్చ జరుగుతోంది. ఇపుడు మరోసారి నిడదవోలులో బూరుగుపల్లికి అవకాశం ఇస్తే గెలవడం కష్టమేనని టీడీపీ అసమ్మతి నేతలు బహిరంగంగానే చెబుతున్నారు. ఈసారి తప్పకుండా టికెట్ మార్చాల్సిందేనని కుందుల వర్గం పట్టుబడుతుంది. తప్పకుండా కొత్త వారిని రంగంలోకి దింపాలనే ఒత్తిడి పెరుగుతుండటంతో అధిష్టానం ఆ దిశగా ఆలోచన చేస్తుందనే ప్రచారం జోరందుకుంది.మరోవైపు నియోజకవర్గంలో కుందుల, బూరుగుపల్లి ఇద్దరి పైనా టీడీపీ నేతలు సర్వే చేయిస్తున్నట్లు చెబుతున్నారు. మరో వైపు నియోజకవర్గంలో ముఖ్యనేతల అభిప్రాయం మేరకు కొత్త వారికి అవకాశం ఇస్తుందని కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఇది కుందుల, బూరుగుపల్లి ల్లో ఎవరివైపు అధిష్టానం మొగ్గు చూపుతుందో తేలాలంటే మరికొంత కాలం ఆగాల్సిందే..!

## సింహపురిలో రెబల్స్ బెడద

నెల్లూరు, జనవరి 19, వైసీపీకి కంచుకోట లాంటి సింహపురిలో ముగ్గురు ఎమ్మెల్యేలు రెబల్?గా మారారు. వారంతా టీడీపీతో కలిశారు. ఇపుడు మరో వికెట్ పడుతుందా.. అంటూ డిస్కషన్ నడుస్తోంది. సీనియర్ మోస్ట్ లీడర్, నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కేంద్రంగా ఈ చర్చ జరుగుతోంది. అయితే ఆ వార్తలకు ఎంపీ ఇస్తున్న క్లారిటీ ఇదే.. ఆదాల ప్రభాకర్ రెడ్డి.. పాతికేళ్ళుగా రాజకీయాల్లో ఉంటున్నారు. జిల్లాలో సీనియర్ నేత. 1999లో అల్లూరు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీచేసి గెలుపొందారు. మంత్రిగా కూడా పనిచేశారు. 2004లో నియోజకవర్గం.. అలాగే పార్టీ మారి కాంగ్రెస్ నుంచి సర్వేపల్లిలో మాజీమంత్రి సోమిరెడ్డిపై రెండు సార్లు విజయం సాదించారు. 2019లో వైసీపీ తరపున నెల్లూరు పార్లమెంట్ నుంచి పోటీచేసి గెలుపొందారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ఆదాల ప్రభాకర్ రెడ్డి పోల్ మేనేజ్మెంట్?లో ఎక్స్పర్ట్ అనే పేరుంది. ఒక్కసారి మినహా పోటీచేసిన ప్రతిసారీ ఆదాల గెలుస్తూనే వచ్చారు. 2019 ఎన్నికలకు కొద్దిరోజులు ముందు టీడీపీ వీడి వైసీపీలో చేరారు. నెల్లూరు లోక్ సభ నుంచి గెలుపొందారు.నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పార్టీకి దూరం కావడంతో నెల్లూరు రూరల్ ఇంచార్జ్?గా ఆదాల ప్రభాకర్ రెడ్డిని నియమించారు అధినేత జగన్. నెల్లూరు రూరల్ నుంచి ఈసారి ఎన్నికల్లో పోటీలో దింపింది అధిష్టానం. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలు పార్టీకి దూరమవడం.. ఆదాల కూడా పార్టీని వీడుతారంటూ వస్తున్న వార్తలతో డిస్కషన్ బాగానే జరిగింది. అయితే ఆదాల ఈ వార్తలపై మీడియాకు క్లారిటీ ఇచ్చారు. అయితే ఆదాల కోసం టీడీపీ గట్టిగానే ప్రయత్నాలు చేసింది. అడిగిన చోట టికెట్టు ఇస్తామని చెప్పినా ఆదాల మాత్రం పార్టీ మారడానికి ససేమిరా అన్నారట. దీంతో మళ్లీ ఆదాల వేదికగా పుకార్లు మొదలయ్యాయి. నారా లోకేష్?తో ఆదాల భేటీ అంటూ ప్రచారం జరిగింది. ఈ వార్తలపై ఆదాలఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి ప్రచారం చేస్తే న్యాయపరంగా చర్యలు తప్పవని కూడా హెచ్చరించారు. జరుగుతున్న ప్రచారం పట్ల ఆదాల అసలు విషయం బయట పెట్టారు. పార్టీలోకి రానందుకు టీడీపీ తనను డ్యామేజ్ చేసేందుకు మైండ్ గేమ్ ఆడుతోందని అంటున్నారు. ఒక టీమ్?ను జనంలోకి పంపి ఆదాల చివర వరకు పార్టీలో ఉండరనే మాటలను ప్రజల్లోకి చేరేలా వ్యూహంతో ఇలా చేస్తోందని తెలిపారు. టీ షాపులు, ప్రధాన కూడళ్లలో సామాన్యుల్లా కలిసిపోయిన ఒక బృందం ఆ ఎంపీని డ్యామేజ్ చేస్తోందట. తన ప్రత్యర్థులు ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని అంటున్నారు. అవసరమైతే రాజకీయాల నుంచి తప్పుకుంటానే తప్ప వైసీపీని వీడి టీడీపీకి వెళ్ళేది లేదని తెగేసి చెబితున్నారు ఆదాల. దీంతో వచ్చిన వార్తలన్నీ నీలివార్తలుగా మారిపోయాయి.

### వెస్ట్ లో గెలిస్తే... ఇక రైట్.. రైట్..

భీమవరం, జనవరి 19, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పశ్చిమ గోదావరి జిల్లాది ప్రత్యేక స్థానం. అచ్చం తూర్పుగోదావరి జిల్లా లాగే.. ఈ జిల్లాలో మెజార్టీ సీట్లు దక్కించుకునే పార్టీయే రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఆనవాయితీగా వస్తోంది. అలా ఒకటీ రెండూ సార్లు కాదు.. దాదాపు ఐదు దఫాలుగా అదే జరుగుతూ వస్తోంది. గత ఐదు దఫాలుగా ఎన్నికల సరళిని చూస్తే.. పశ్చిమాన గెలుపు కీలక మలుపు అన్నట్టుగానే ఉంది. ఇక్కడ మెజార్టీ సీట్లు సాధించుకున్న పార్టీనే అధికారంలోకి వస్తున్న సంస్కృతి కనిపిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1999 ఎన్నికల నుంచి గత ఎన్నికల వరకు ఇదే కొనసాగింది. కాంగ్రెస్, టీడీపీతో పాటు ఇప్పుడు వైసీపీ వరకు అన్ని పార్టీలు పశ్చిమ గోదావరి జిల్లాలో అధిక స్థానాలు దక్కించుకొనే ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. దీంతో వచ్చే ఎన్నికల్లోనూ ప్రధాన పార్టీలన్నీ ఈ జిల్లాపైనే దృష్టి కేంద్రీకరించాయి. అధికార వైసీపీతో పాటు.. ఈసారి కూటమిగా బరిలోకి దిగుతున్నటీడీపీ-జనసేనఇక్కడ మెజార్టీ సీట్లు సాధించి..ప్రభుత్వంఏర్పాటు చేయాలని వ్యూహాలు రచిస్తున్నాయి.

1999లో ఏపీలో అధికారం చేపట్టిన టీడీపీ 180 సీట్లు వచ్చాయి

పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 14(మొత్తం సీట్లు 16)

2004లో విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ

వైఎస్ సీఎం అయ్యారు, కాంగ్రెస్‌కు వచ్చినసీట్లు188(మొత్తం సీట్లు 294)

పశ్చిమగోదావరిజిల్లాలో గెలుపొందిన స్థానాలు 12(16)

2009లోవిజయంసాధించిన కాంగ్రెస్ పార్టీ

156 సీట్లు వచ్చాయి

పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 9(మొత్తం స్థానాలు 15)2014లో విజయం సాధించిన టీడీపీ రాష్ట్రవిభజనతర్వాత జరిగినతొలిఎన్నికలు

175 స్థానాలకు గాను 102 స్థానాలం గెల్చిన టీడీపీ

పశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందినస్థానాలు14(మొత్తం 15 స్థానాలు)2019లో విజయం సాధించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

175 స్థానాలకు గాను 151 స్థానాల్లో విజయంపశ్చిమ గోదావరి జిల్లాలో గెలుపొందిన స్థానాలు 13 (మొత్తం 15 స్థానాలు)

## భగవత్ భక్తులందరూ ఆహ్వానితులే.. (రామో విగ్రహవాన్ ధర్మః)

విభారె న్యూస్ జనవరి 19 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. 1)సుమారు (500)ల సంవత్సరాల ప్రతి హిందువు ఆకాంక్ష సాకారమవుతున్న వేళ...2) తాను జన్మించిన అయోధ్యనందు ప్రాణ ప్రతిష్ట గావించుకుంటున్న వేళ...3) యావత్ భారతదేశం పులకించి పండుగ జరుపుకునే వేళ...శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దేవాలయందత్త పీఠం,(22-01-2024 సోమవారం)నాడు (ఉదయం 10 గంటలకు ) శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్ సమేత శ్రీరామచంద్ర స్వామివారి విగ్రహములకు అష్టోత్తర శత (108) కలశములతో వేద మంత్రోచ్ఛారణ నడుమ సుగంధ ద్రవ్య జలాభిషేకం అనంతరం పుష్పార్చన నిర్వహించబడును.అనంతరం శ్రీరామ నామ సంకీర్తన జరుగును.భక్తాదుల సౌకర్యార్థం అయోధ్య రామ మందిరం నందు జరుగు శ్రీరామ ప్రతిష్టాపనను దేవాలయములోనే(ఎల్ సి డి ) టీవీ ల ద్వారా వీక్షించే వీలును దేవాలయం కమిటీ వారు ఏర్పాటు చేయడం జరిగినది.అనంతరం మన దేవాలయములోనే భక్తాదులకు అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగినది.6 గంటలకు సాయం ప్రదోషకాలమునందు శ్రీ రామ తారక నామ హోమము నిర్వహించబడును.అందుచేత అధిక సంఖ్యలో హిందూ సోదర సోదరీమణులందరూ మన దేవాలయమునకు విచ్చేసి రామచంద్రస్వామి వారికి జరిగేటువంటి అభిషేకము పుష్పార్చన రామనామ సంకీర్తన రామ ప్రతిష్టాపనను వీక్షించి అన్న ప్రసాదమును స్వీకరించి శ్రీరామచంద్రుని కృపకు పాత్రులు కాగలరు.

## ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి

**యువ నాయకులు ధరణి రెడ్డి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా నూతన తేజ టీవీ క్యాలెండరు ఆవిష్కరణ**



పెద్దకడబూరు జనవరి 19 ( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలం కంబళదిన్నే తేజ టీవీ న్యూస్ రిపోర్టర్ రంగముని నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన వైఎస్ఆర్సిపి హ్యాట్రిక్ ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి యువనేత ప్రదీప్ రెడ్డి ధరణి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి.పురుషోత్తం రెడ్డి.చేతుల మీదుగా తేజ టీవీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డిమాట్లాడుతూ ముందుగా తేజ టీవీ యాజమాన్యానికి అభినందనలు ఈ సమాజంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమైనది విలువైనది ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా పని చేసే మీడియా సమాజానికి మేలు జరిగే పనిలో ఎప్పటికి ముందుంటుందని జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి కొనియాడారు తేజ టీవీ రాష్ట్రంలోనే కాదు దేశంలోనే నెంబర్ వన్ టీవీఛానల్గాకావాలనిమనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నాం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిప్రదీప్ రెడ్డి ధరణి రెడ్డి పురుషోత్తం రెడ్డి. తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరేష్ మాజీ ఎంపిటిసి గోవిందు వైసిపి నాయకులు బోయ అల్లయ్య చిన్న బీమా నాయకులు తేజ టీవీ రిపోర్టర్ రంగముని శేఖర్ సిద్ధ

## బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరి పర్యటన విజయవంతం చేయండి

**బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు**

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 19- నంద్యాల పట్టణంలో ఈ నెల 21వ తేదీ ఆదివారం నాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటిపురందేశ్వరి పర్యటన విజయవంతం చేయాలని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు శుక్రవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21న సౌజన్య ఫంక్షన్ హాలులో బూత్ కమిటీ సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి పాల్గొంటారని తెలిపారు. 21వ తేదీన బిజెపి జిల్లా ఆఫీస్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని, అనంతరం ర్యాలీగా బయలుదేరి సౌజన్య ఫంక్షన్ హాలులో నిర్వహించే బూత్ కమిటీ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను విడుదల చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కశెట్టి చంద్రశేఖర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి..

**- నల్లరిబ్బన్ ధరించి మోకాళ్ళ పై నిల్చోని నిరసన.. - యుటీఎఫ్**

విభారె న్యూస్ ఎమ్మిగనూరు జనవరి 19..రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. దావీద్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె. యల్లప్ప జిల్లా కార్యదర్శులు దేవపాల్ నర్సింహులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన 18 వేల కోట్లు ఆర్థిక బకాయిలనుతక్షణమే చెల్లించాలని యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మిగనూరుప్రాంతీయకార్యాలయం నుండి ప్లభుత్వ హాస్పిటల్, ట్యాంక్ బండ్ రోడు,శకుంతల సర్కిల్, బస్టాండ్ మీదగా ర్యాలీ నిర్వహించి సోమప్ప సర్కిల్లో మూతికి నల్లరిబ్బన్ ధరించి మోకాళ్ళ పై నిల్చోని వినూత్న నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డి ఏ అరియర్స,పిఎఫ్ లోన్లు ఎపిజిఎల్ఐ లోన్ ,సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ సకాలంలో చెల్లించకుండా ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర ఆర్థిక నష్టం కలగజేస్తుందని విమర్శించారు.పిల్లల చదువుల కొరకు ,వివాహల కొరకు తమకు వచ్చే జీవితంలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుంటే ఆ మొత్తం సకాలంలో చేతికందక పిల్లలు చదువులు వివాహాలు మధ్యలో ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది కనుక ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిబకాయలన్నిటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.వైఎస్సార్ సర్కిల్ లోని వైయస్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తూ ఈ మధ్య సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి తన తండ్రితో మాట్లాడుతున్నట్లుగా వైరల్ అవుతుంది అలా మాట్లాడేటప్పుడు మీ కుమారడైన జగన్మోహన్ రెడ్డి గారికి బుద్ధి చెప్పి మాకు రావల్సిన బకాయిలు ఇప్పించ వలసిందిగా వైయస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు బి.ఉమ,వరలక్ష్మి, అరవిందమ్మ, నాగజ్యోతి,పద్మావతి, అరుణ, సువర్ణ,చంద్రకళ,జిల్లా అడిట్ సభ్యులు డి.కౌలన్న, మల్లారి నాగరాజు, యం.రాజు, చంద్రపాల్, అబ్దుల్ లతీఫ్, గురుస్వామి, ప్రసాద్,నీలి నాగరాజు, వీరభద్రయ్య, పాపయ్య, శివకుమార్, రవికుమార్ భీమేష్,బాబు, పెద్దారెడ్డి, బి.జి.మాదన్న,యం.సుధాకర్, ఆంజనేయులు,తాయప్ప,బాలరాజు శ్రీనివాసులు, నారాయణ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





నల్ల రిబ్బన్ ధరించి మోకాళ్లపై నిల్చోని నిరసన తెలియజేసిన యుటిఎఫ్ నాయకులు..

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలి



ఫోటో రైటప్ :వినతిపత్రం అందజేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

పెద్దకడబూరు జనవరి19 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో:ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలోని సచివాలయం నందు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కుమ్మరి చంద్ర, ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు జాఫర్ పటేల్ మాట్లాడుతూ గత 10 వారాల నుంచి ఉపాధి కూలీలకు వేతనాలు అందక పోవడంతో కుటుంబాలు గడవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు అప్పుడు వస్తాయి, ఇప్పుడు వస్తాయి అని కూలీలు ఎదురు చూస్తున్నారని, కాని ఇంతవరకు ఖాతాలకు జమ కాలేదని విమర్శించారు. తక్షణమే ఉపాధి కూలీలకు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జాబు కార్డు ఉన్న ప్రతి కూలీకి కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి, 600 రూపాయలు వేతనం చెల్లించాలన్నారు. గ్రామాల్లో పనులు లేక పోవడంతో కూలీలు హైదరాబాద్, గుంటూరు నగరాలకు వలసలు వెళుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వలసలు నివారించడానికి ఉపాధి పనులు కల్పించాలని లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భీమన్న, దూద పీరా, ఉసేని, రాముడు, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ రాబోయేది వైసిపి ప్రభుత్వమే కంబాల దిన్నె గ్రామ నాయకులు బోయ అల్లయ్య



పెద్దకడబూరు జనవరి 19 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలో కంబాలదిన్నె గ్రామం లో వైఎస్ఆర్సిపి నాయకులు బోయ అల్లయ్య శుక్రవారం విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ మంత్రాలయం నియోజవర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డినాలుగోసారి ఎమ్మెల్యేగా రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా విజయాన్ని ఎవరు ఆపలేరు ఎంతమంది అన్ని పార్టీలు కలిసి వచ్చిన గుంపుగట్టుకుని వచ్చిన పొత్తులు పెట్టుకొని వచ్చిన మంత్రాలయం నియోజవర్గంలో బాలనాగరెడ్డిని ఆంధ్ర రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డిని ప్రతి నిరుపేద కుటుంబాలు ప్రజలు చిరు నవ్వులతో ఆహ్వానం పలికెందుకు రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు దేశంలో ఎక్కడా లేని పాలన మన ఆంధ్రప్రదేశ్లో జరుగుతుంది వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి పల్లె అభివృద్ధి చెందింది ప్రతి పల్లెలోన గ్రామ సచివాలయం నుంచి నాడు నేడు స్కూల్ వరకు అవ్వ తాత పెన్షన్ నుంచి ప్రతి ఆడపడుచుకు వైయస్సార్ చేయూత వరకు ఓవర్ ట్యాంక్ నుంచి ప్రతి ఇంటికి తాగునీరు సాగనీరు అందించేంతవరకు మన వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగింది అమ్మకి అన్నం పెట్టని వ్యక్తులు చిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తారంట రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రజలు తప్పుడు ప్రచారాన్ని నమ్మరు మళ్లీ రాబోయేది వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేశారు

## దళితులపై జరిగిన దహణకాండను దాచిపెట్టలేవు జగన్ రెడ్డి--- ఎన్.ఎమ్.డి ఫరూక్

--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 19 - మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పెట్టినంత మాత్రాన దళితులను మభ్యపెట్టలేదని వైసీపీ ప్రభుత్వంలో దళితులపై జరిగిన దహణకాండను దాచి పెట్టాలని జగన్ చూస్తున్నాడని దళితులపై అనేక దాడులు హత్యలు ఆత్మహత్యలు అత్యాచారాలు శిరోమండనాలు జరిగాయని ఇంత జరుగుతున్న ముఖ్యమంత్రి నోరు మెదపకపోవడం దారుణమనిదళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి జగన్ ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యాపథకాన్నినాలుగేళ్లుపాటు అటకెక్కించి, అంబేద్కర్ పేరు తొలగించి. జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి అంబేద్కర్ ను జగన్ అవమాపరిచడన్నారు. పెళ్లి కానుక ఇస్తానని మోసం చేశాడనికరోన సమయంలో మాస్క్ లు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను ఈ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని అదేక్రమంలో దళిత యువకులకు శిరోమండనం చేసిన ఘనత కూడా ఈ ముఖ్యమంత్రికి దక్కుతుందనిదళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబును జగన్ తన వెంట తిప్పుకోవడం శోచనియమని కోడి కత్తి డ్రామాతో దళిత యువకుడు శ్రీను ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్న ముఖ్యమంత్రి మంత్రి కనికరించడం లేదనినూతన పారిశ్రామిక విధానం ద్వారా ఎస్సీలకు ఇచ్చే రుణాలపై తెలుగుదేశం పార్టీ మొదటి ఏడాది నుంచే సబ్సిడీ అమలు చేస్తే జగన్ రెడ్డి మొదటి రెండేళు తొలగించి మూడవ ఏట నుంచి అమలయ్యేలా మార్చి వారి సాధికారతపై దెబ్బకొట్టడని ఇలా చెప్పుకుంటూ పోతే దళితులను నట్టేట ముంచిన జగన్ దళిత ద్రోహి అని అన్నారుఇకనైనా దళితులు క్రిస్టియన్లు ముస్లిం మైనారిటీలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారుఈ కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు భాస్కర్. ఎస్సీ సెల్ నాయకులు తిమ్మయ్య. ఎస్టీ సెల్ నాయకులు దూమవత్ స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు



## దోమల నివారణకు చర్యలు




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 19 - నంద్యాల పట్టణం లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో శానిటేషన్ పనులను తనిఖీ చేశారు. పట్టణంలో ఎక్కడకూడాఅపశుభ్రతభావంఉండకూడదని శానిటేషన్ కార్మికులకు సూచించారు.అలాగే పట్టణంలో దోమలు నివారణకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది. సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## యోగివేమన జయంతి ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 19-నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి గారి ఆద్వర్యంలో యోగివేమన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ వేమన ప్రజాకవి, సంఘసంస్కర్త. “విశ్వదాభిరామ వినురవేమ” అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగు వారికి సుపరిచితాలు.వేమన ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లా , గండికోటలో జన్మించాడు వేమన సుమారు 1367 - 1478 మధ్య కాలములో జీవించాడు. యోగి వేమనగా తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త మరియు ప్రసిద్ధి చెందిన కవి . అతని కవితలు సరళమైన భాష మరియు స్థానిక యాసలను ఉపయోగించడం కోసం ప్రసిద్ధి చెందాయి. వారు యోగా , జ్ఞానం మరియు నైతికత విషయాలను చర్చిస్తారు. పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని మెప్పించాడు. తన అద్భుతమైన కవిత్వంలో అనంతమైన విలువ గల సలహాలు, సూచనలు, విలువలు, తెలుగు సంగతులు తన కవితలు పద్యాలలో పొందుపరచాడు.వేమన పద్యాలు లోక నీతులు. సామాజిక చైతన్యం వేమన పద్యాల లక్షణం. వేమన స్పృశించని అంశం లేదు. సమాజంలోని అన్ని సమస్యలు భిన్న కోణాల్లోంచి దర్శించి ఆ దర్శన వైశిష్ట్యాన్ని వేమన తన పద్యాలలో ప్రదర్శించాడు. కుటుంబ వ్యవస్థలోని లోటు పాట్లు, మతం పేరిట జరుగుతున్న దోపిడీలు, విగ్రహారాధనను నిరసించడం, దొంగ సన్యాసులు ఒకటేమిటి కనిపించిన ప్రతి సామాజిక అస్థవ్యస్థత మీద వేమన కలం ఝుళిపించాడు.ఎంతో లోతైన భావాన్ని కూడా సరళమైన భాషలో, చక్కటి ఉదాహరణలతో హృదయానికి హత్తుకునేలా వివరించాడని జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు.





EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190